# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 311 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.05.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆర్థప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ఏపీ అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి సీఎం రేవంత్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 4

టి జీ కృష్ణా జలాల మాదిరి గోదావరిపై సమస్యలు ఎదుర్కోవడానికి సిద్ధంగా లేమని సీఎం రేవంత్ అన్నారు. కేంద్రమంత్రి సి ఆర్ పాటిల్తో భేటీ తర్వాత మాట్లాడుతూ.. లో గోదావరిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు జరగాలి. మా ప్రాజెక్టులపై పెడుతున్న అభ్యంతరాలను ఏపీ ఉపసంహరించుకోవాలి. మా ప్రాజెక్టుల పరిస్థితి గందరగోళంగా ఉంటే ఏపీలో వరద జలాలపై ప్రాజెక్టులు కడతామంటే టీజీకు అభ్యంతరం ఉంటుంది' అని అన్నారు.

## ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులు ఫిక్స్ చంద్రబాబుకు పవన్ కీలక సూచన!

### నాగబాబుకు ఖాయం ఇప్పటికే



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 4

జనసేనకు ఒక ఎమ్మెల్సీ పదవి ఖాయం అని తెలిపోయింది. మెగా బ్రదర్ నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం అనివార్యం. కొద్ది నెలల కిందట నాగబాబును ఏపీ క్యాబినెట్లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అయితే నాగబాబు ఏ సభల్లోనూ సభ్యుడు కాదు. అందుకే ఎమ్మెల్సీగా చేసి తరువాత మంత్రివర్గంలోకి తీసుకోవాలి. అందుకే జనసేనకు ఒక ఎమ్మెల్సీ స్థానం ఇస్తే మాత్రం అది నాగబాబుకు మాత్రమే. అయితే జనసేనకు మరో ఎమ్మెల్సీ స్థానం ఇచ్చే అవకాశం ఉన్నట్లు కూడా ప్రచారం నడుస్తోంది. బిజెపిలో ఆయనకు చాన్స్ మరోవైపు బిజెపి( బిజెపి) సైతం ఒక పదవి కోరుతోంది. ఆ పార్టీ నుంచి ఉత్తరాంధ్రకు చెందిన పివిఎన్ మాధవ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇంకోవైపు విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు సోము వీర్రాజు లాంటి నేతలు ఎమ్మెల్సీ పదవిని కోరుతున్నారు. కానీ టిడిపి తో సమన్వయం చేసుకునే వారికి అవకాశం కల్పించనున్నారు. అప్పట్లో సోము వీర్రాజు టిడిపి తో పొత్తును వ్యతిరేకించారు. అందుకే ఆయనకు అవకాశం ఉండదని తెలుస్తోంది. ఇప్పటికే పట్టభద్రుల ఎమ్మెల్సీగా పనిచేసిన అనుభవం ఉన్న పివిఎన్ మాధవ్ వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం నడుస్తోంది.

టిడిపిలో ఆశావహులు

ఇంకోవైపు తెలుగుదేశం పార్టీలోఆశావహులు అధికంగా ఉన్నారు. పొత్తులో భాగంగా సీట్లు త్యాగం చేసిన వారు ఉన్నారు. అటువంటి వారిలో పిఠాపురం వర్మ, దేవినేని ఉమా వంటి నేతలు ఉన్నారు. పవన్ గెలుపు కోసం వర్మ పనిచేశారు. కానీ ఇటీవల పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. అది ఆయనకు మైనస్ గా మారింది. మరోవైపు వంగవీటి రాధాకృష్ణ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇంకోవైపు బీద రవిచంద్ర యాదవ్, పైలా ప్రసాద్ సైతం ఎమ్మెల్సీ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దాదాపు గంట పాటు సమావేశం అయిన ఆ ఇద్దరు నేతలు ఎమ్మెల్సీ పదవుల విషయంలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

## అలా చేయకపోతే చర్యలు తప్పవు : చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 4

టీడీపీ ఎమ్మెల్యేలు. పార్టీ కార్యక్రమాలకు పాల్గొనకపోవడంపై అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం లేదని, సొంత పనులు కాస్త తగ్గించుకుని ఎక్కువగా నియోజకవర్గంలోనే ఉండాలని చంద్రబాబు తేల్చి చెప్పారు. సోషల్ మీడియా వాడకంలోనూ కొందరు నేతలు వెనకపడ్డారని తెలిపారు. పని చేసే వారిని గౌరవిస్తానని.. అవసరమైతే కొరడా ఝుళిపిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.


## నేడు మెదక్, మల్కాజిగిరి నేతలతో మీనాక్షి భేటీ



హైదరాబాద్ నివాస్ న్యూస్

మార్చి 4 టీజీకాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పార్లమెంటు సెగ్మెంట్లపై ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా నేడు (మంగళవారం) మీనాక్షి నటరాజన్ మెదక్, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని నేతలతో భేటీ కానున్నారు. గాంధీ భవన్లో మధ్యాహ్నం 2 గంటలకు మెదక్, సాయంత్రం 5 గంటలకు మల్కాజిగిరి పార్లమెంటు సెగ్మెంట్ల లీడర్లతో సమావేశం కానున్నట్టు టీపీసీసీ తెలిపింది.

## మే నెలలో సింహాల గణన ప్రధాని మోదీ




ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 4

ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు గుజరాత్ లో నిర్వహించిన నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆసియాటిక్ సింహాల జనాభా గణన ఈ ఏడాది మేలో నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఆసియాటిక్ సింహాలు గుజరాత్లో 53 ఉన్నాయన్నారు. జీవ వైవిధ్యాన్ని సంరక్షించేందుకు అందరూ కృషి చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు.

## ఈ రోజు సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై విచారణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 4

గత విచారణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల పై చర్యలు తీసుకోవడానికి ఇంకెంత సమయం కావాలో, రీజనబుల్ టైం అంటే ఎంత అని స్పీకర్ తరుపు న్యాయవాదిని ప్రశ్నించిన సుప్రీంకోర్టు.

## విడదల రజనీపై కేసుకు గవర్నర్ అనుమతి?



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 4

చిలుకలూరిపేట మాజీ ఎమ్మెల్యే .. విడదల రజని మంత్రిగా ఉండి చేసి అవినీతి, అక్రమాల విషయంలో చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో చట్టబద్ధంగా వ్యవహరిస్తోంది. మాజీ మంత్రి కావడం.. పదవిలో ఉన్నప్పుడు చేసిన అక్రమాలపై కేసులు పెట్టడం వల్ల సెక్షన్ 17ఎ కింద గవర్నర్ అనుమతి తప్పనిసరి. ఇప్పటికే అన్ని ఆధారాలు ఉండటంతో కేసు నమోదుకు ఏసీబీ సీఎస్ అనుమతి తీసుకుంది. ఇప్పుడు గవర్నర్ కు కూడా అనుమతి కోసం లేఖ సమర్పించారు. విడదల రజని పై చేసిన ప్రాథమిక దర్యాప్తు, ఆధారాలను కూడా రాజ్ భవన్‌కు ఏసీబీ సమర్పించినట్లుగా తెలుస్తోంది. విడదల రజని ఎమ్మెల్యేగానే కాదు. మంత్రి అయిన తర్వాత చెలరేగిపోయారు. నియోజకవర్గంలో ఎవర్నీ వదలకుండా డబ్బులు వసూలు చేశారు. స్టోన్ క్రషర్ల యజమానుల దగ్గర అయితే కోట్లకు కోట్లు వసూలు చేశారు. ఓ స్టోన్ క్రషర్ యజమానికి యాభై కోట్లు ఫైన్ వేసి.. ఐదు కోట్లు కడితేనే వ్యాపారం చేయగలరని బెదిరించారు. పోలీసుల్ని పంపి హెచ్చరించారు. చివరికి రెండున్నర కోట్లకు బేరం కుదుర్చున్నారు. ఇలా వందల మంది దగ్గర వసూలు చేయడంతో వైసీపీ ఓడిపోవడంతోటే వారందరూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు అంశాలపై విజిలెన్స్, ఏసీబీ విచారణలు జరిపి.. డబ్బులు ఎవరు వసూలు చేశారు.. ఎవరి ఖాతాలోకి వెళ్లాయో కూడా తెలుసుకున్నారు.

గవర్నర్ అనుమతి రాగానే విడదల రజనిపై ఏసీబీ కేసు నమోదు చేసి .. అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. చిలుకలూరిపేటలో ఆమె చేసిన అక్రమాల కారణంగా ఓడిపోవడం ఖాయమన్న కారణంగా గుంటూరు నుంచి పోటీ చేయించారు. అక్కడా ఆమె అత్యంత ఘోరంగా ఓడిపోయారు. మళ్లీ చిలుకలూరిపేటకు వచ్చి టీడీపీ ఎమ్మెల్యేలపై ఆరోపణలు చేసి .. చాలెంజ్‌లు చేసి అంతు చూస్తామంటున్నారు. ఈ క్రమంలో ఆమె చేసిన అక్రమాలపై కేసులు నమోదు కావడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఇది మామూలు విజయం కాదు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 4

టి జి.కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మల్క కొమురయ్యకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు. ఇది మామూలు విజయం కాదు.. మల్క కొమురయ్య ఐదు వేలకు పైగా ఓట్ల తేడాతో విజయం సాధించడం చాలా గొప్ప విషయమన్నారు. మోదీ మీదున్న నమ్మకమే దేశ వ్యాప్తంగా బీజేపీ విజయానికి బాటలు వేస్తోందని తెలిపారు. టీచర్ల సమస్యల కోసం కొమురయ్య కృషి చేస్తారని.. ఇది తన హామీ అని బండి సంజయ్ భరోసా ఇచ్చారు.

## రెండు దఫాలా? ఒకేసారా?

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 4

హైదరాబాద్ : బీసీ కుల గణనతోపాటు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించటం, రాబోయే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రతిపాదించటం%౫% రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే రెండు మూడు వారాల్లో ఇవి కీలకాంశాలు. ఇందుకోసం అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలి. ఈ మేరకు ఇటీవలే శాసనసభ, మండలిని ప్రొరోగ్ చేస్తూ గవర్నర్ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల మొదటి వారంలోనే అసెంబ్లీని సమావేశపరుస్తారని అందరూ భావించారు. కానీ ఆ దిశగా ప్రభుత్వంలో ఇప్పటిదాకా కదలికల్లేకపోవటం గమనార్హం. ముఖ్యమంత్రి రేవంత్ ఉన్నత స్థాయి సమీక్షలు, ఢిల్లీ పర్యటనలతో బిజీగా ఉండగా, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, జూపల్లి తదితరులు ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదానికి సంబంధించిన సహాయక చర్యలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు.

## నరసరావుపేట కోర్టులో పోసాని తరపున బెయిల్ పిటిషన్ దాఖలు.

ఏపీనరసరావుపేట నివాస్ న్యూస్

మార్చి 4 పోసాని తరపున బెయిల్ పిటిషన్ వేసిన వైసీపీ న్యాయవాదులు. పోసానిని వారం రోజుల కస్టడీ కోరుతూ నరసరావుపేట పోలీసుల పిటిషన్. రెండు పిటిషన్లపై విచారణ జరపనున్న నరసరావుపేట కోర్టు.



## చిన్నారికి వైద్య సహాయం నిమిత్తం 50,000/-రూపాయలు సాయం అందించిన చలవాది ప్రకాష్ మిత్ర బృందం



**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ**

రామవరం నివాసులైన ఆటో డ్రైవర్ ఎమ్.డి.సబియానవాజ్,కళ్యాణ్ దంపతుల నాలుగు సంవత్సరముల చిన్న పాప వేడి నీళ్లలో పడి వెనుక భాగం అరవై శాతం పైన ఉడికిపోయింది. కొత్తగూడెం లో చూపించగా ఖమ్మం రిఫర్ చేసారు. అక్కడ శ్రీమంత హాస్పటల్ నందు జాయిన్ చేయగా చాలా ఖరీదైన ఇంజక్షన్స్ మెడిసిన్స్ అవసరం పడతాయి సుమారుగా లక్షన్నర పైన ఖర్చు అవుతాయి అని తెలియజేశారు. వీరికి ఆరోగ్యశ్రీ కార్డు కూడా లేదు.చాలా నిరుపేదలు కావడం వలన వారికి తెలిసిన బ్లడ్ డోనర్ కన్నా అనే వ్యక్తి ద్వారా నా గురించి తెలుసుకొని నా దగ్గరికి వచ్చారని పాప ట్రీట్మెంట్ కి ఏమైనా సాయం చేయమని అడిగారని వెంటనే 24 గంటలలో మీ పాప ట్రీట్మెంట్ కి కావాల్సిన అమౌంట్ నేను మరియు మా మిత్ర బృందం కలిసి ఏర్పాటు చేస్తాము అని చెప్పానని జిఎస్ కన్వెన్షన్ హాల్ మరియు చలవాది ట్రస్ట్ అధినేత చలవాది ప్రకాష్ తెలియజేశారు. తాను చెప్పినట్లుగానే 50 వేల రూపాయలు పాప వైద్యం నిమిత్తం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ఇలాంటి సమాజ సేవ నిమిత్తం చిన్నపిల్ల వాళ్లు కూడా ముందుకు వస్తున్నారని ఇందుకు ఉదాహరణగా ఐదు సంవత్సరముల జే.చక్రి అనే చిన్న బాబు అతని కిడ్డి బ్యాంకులో దాచుకున్న 2556-00 రూపాయలు ఈ పాప వైద్యం నిమిత్తం ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ కన్వెన్షన్ హాల్ మరియు చలవాది ట్రస్ట్ అధినేత చలవాది ప్రకాష్ దంపతులు, వారి మిత్రబృందం, మరియు దారం శ్రీనివాసరావు, బచ్చు మూర్తి, కొండ్లె శ్రీనివాస్, కొత్తగుండ్ల కుటుంబరావు, పసుమర్తి రాము, వసుంధర రాము,ల నరిగే రవీందర్, గణేష్ సాయి ఫంక్షన్ హాల్ సిబ్బంది ఇందు, సుమ,పద్మ పాల్గొన్నారు.

## బిసి పొలిటికల్ జెఎసి భూత్పూర్ మండల అధ్యక్షునిగా కరెంట్ నరసింహ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

బిసి పొలిటికల్ జెఎసి భూత్పూర్ మండల అధ్యక్షునిగా మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామానికి చెందిన కరెంట్ నరసింహ నాయుడు ని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు మంగళవారం భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ స్థానిక ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేయాలని సూచించారు. నాపై నమ్మకముంచి మండల అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 4**

ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ 5 స్థానాలలో ఒకటి జనసేన తరపున నాగబాబుకు ఖరారైనట్లు సమాచారంనాగబాబును మంత్రిమండలిలోకి తీసుకుంటామని గతంలో ప్రకటించిన చంద్రబాబు నాయుడు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పారిక రవీందర్



**నివాస్ న్యూస్ నర్సంపేట**

ఖానాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని సందర్శించారు. ఆశా మీటింగులో ఆశా లకు వైద్య సిబ్బంది నీ ఉద్దేశించి మాట్లాడారు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు గర్భిణీ స్త్రీల నమోదు, మాతా శిశు సంరక్షణ, వ్యాధిరోధక టీకా కార్యక్రమాలు, టీబీ ప్రోగ్రాం,లో కలెక్షన్ ఆఫ్ క్వాలిటీ (స్పుతుమ్) సేకరించడం వల్ల ఫాల్స్ పాజిటివ్ ఫాల్స్ నెగిటివ్ వుండవని తెలిపారు మలేరియా, ఫైలేరియా,డెంగ్యూ,మరియు ఎండాకాలంలో ముఖ్యం గా నీరు కలుషితం వల్ల టైఫాయిడ్ వస్తుందని ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు 30సంవత్సరాలు పైబడిన వారికి బీపీ,షుగర్,పరీక్షలు చేయాలని నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి పల్లె డాక్టర్లు డాక్టర్ కల్పన, డాక్టర్ సునీత డాక్టర్. రాకేశ్ రాజయ్య హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, దేవిక, స్టాఫ్ నర్స్ చిన్ని,సబిత పర్మసిస్ట్ శ్రీనివాస చారి ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్ వైద్య సిబ్బంది కనకాలక్ష్మి పరోషిణి,సుజాత,రజిత,జ్యోతి,విజయ,విజయ రాణి, రమ్య,భార్గవి జ్యోతి,ప్రతిభ హెల్త్ అసిస్టెంట్ లు భాస్కర్,రాంప్రసాద్,బధ్రు అన్ని సబ్ సెంటర్ల ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన రాణా ప్రతాప్ రెడ్డి



**నివాస్ న్యూస్ నర్సంపేట**

ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామం లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆకుల వెంకన్న గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా ఎఃగోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమం లో ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బీజేవైఎం మాజీ నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్,బీజేపీ నాయకులు తాళ్లపెల్లి రాము, తౌటం నిశాంత్ , జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యాదర్శి అచ్చ దయాకర్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, బీజేవైఎం ఖానాపూర్ మండల అధ్యక్షులు హేమంత్,బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ సామల ప్రవీణ్ కుమార్,బత్తుల నాగరాజు, బూత్ అధ్యక్షులు అబ్బారబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవ తరగతి వీడ్కోలు మరియు వార్షిక సమావేశం




**సంగారెడ్డి, మార్చ్ 04,నివాస్ న్యూస్....**

సంగారెడ్డి మండలం కల్పగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు మరియు వార్షిక సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ గారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఉతిర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు, గ్రామానికి, మంచి పేరు తీసుకురావాలని అఖంక్షించారు. అదే విదంగా విద్యార్థులు నృత్య డ్యాన్స్ లతో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ అజయ్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, విరాజ్ రెడ్డి, వీణకుమారి, కమల్ జీత్ కౌర్,శైలజ, అఫిస్ సిబ్బంది హామీద, ప్రవీణ్, రాహుల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

భువనగిరి : మార్చు ఒకటో తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వివిధ శాఖల మంత్రులు విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.మంగళవారం రోజు కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రుల రాక సందర్భంగా జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, యాదగిరిగుట్ట ఆలయ ఈ. ఓ భాస్కర్ రావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ , రెవెన్యూ శాఖ, దేవాదయ శాఖ, ఆర్టీసీ, మున్సిపల్ కమిషనర్, ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్,వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు.

# రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం.

## రుణమాఫీ, బోనస్ రైతు బీమా పథకం ఎగవేతకు కాంగ్రెస్ కుట్ర...



నివాస్ న్యూస్ నర్సంపేట/ బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గత రెండు నెలలుగా రైతులకు చెల్లించవలసిన 438 కోట్ల వడ్ల బోనస్ ఎగవేతకు కుట్ర చేస్తున్నదని తెలిపారు. రైతులు బోనస్ పైసలు అడుగుతున్నారని వడ్ల కొనుగోలు కేంద్రాలను బ్లాక్ మెయిల్ చేస్తూ , కౌలు రైతుల విచారణ పేరు మీద కాలయాపన చేస్తున్నారు నర్సంపేట నియోజకవర్గనికి మంజూరైన రెండో విడత పంట నష్టపరిహారం 2630 మందిరైతులకు డబ్బుల చెల్లింపు జరగలేదు రెండు లక్షల లోపు రైతుల రుణమాఫీ ఇంకా అసంపూర్తిగానే మిగిలి ఉంది రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే చోద్యం చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని రైతులు అల్లాడుతుంటే ఢిల్లీ యాత్ర చేస్తున్న ముఖ్యమంత్రి.. రైతు బీమా కోసం ఎల్ఐసీ ప్రీమియం చెల్లించని రేవంత్ సర్కార్ రూ.750 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్ పెట్టిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి అసమర్థ పాలన వల్ల ఇప్పటికే 476 మంది రైతులు మరణించారు, మరణించిన రైతులకు రైతు బీమా కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్న ప్రభుత్వం రాష్ట్రంలో దాదాపు 3 వేల రైతు కుటుంబాలకు అందని రైతు బీమా పరిహారం ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడొద్దు అని కేసీఆర్ ప్రభుత్వం రూ.5 లక్షల రైతు బీమా పరిహార పథకాన్ని ప్రవేశపెట్టి, 40 లక్షల రైతులకు ప్రతీ సంవత్సరం ఆగస్టు నెలలో రూ.1,450 కోట్ల ప్రీమియం చెల్లించేది రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సుమారు రూ.750 కోట్ల బకాయిలు పెండింగ్ పెట్టాడు సకాలంలో ప్రీమియం చెల్లించనందు వలన రైతు బీమా మంజూరు ఆలస్యం అవుతుంది, దాదాపు 3 వేలకు పైగా కుటుంబాలకు రైతు బీమా పరిహారం దక్కలేదు ఒక వైపు కాంగ్రెస్ తెచ్చిన కరువుతో జనాలు గోస పడుతుంటే కనీసం వారు చనిపోయాక రైతు బీమా కూడా ఇవ్వట్లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## ఉపాధ్యాయులు జిల్లా శిక్షణలో పొందిన బోధన పద్ధతులను తరగతి గదిలో వినియోగించాలి






**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లామక్తల్ నియోజకవర్గ0 కృష్ణ మండలంలోని ప్రాథమిక పాఠశాల ముడుమాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ తో కలిసి పాఠశాలలో అమలవుతున్న ఏఐ పైలట్ ప్రాజెక్ట్ అమలు, 40రోజుల ప్రణాళిక అమలు, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హజరు, మధ్యాహ్న భోజన రికార్డులు, తరగతి గది బోధన, తదితర అంశాలను పరిశీలించి, ఉపాధ్యాయ బృందానికి తగు సూచనలు సలహాలు చేశారు. అదేవిధంగా జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో పొందిన బోధనా పద్ధతుల ద్వారా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్,ఆస్మా నిషాత్, పద్మావతమ్మ, వాలంటీర్ నిజగుణ శివయోగి ఉన్నారు..

## ఖబర్దార్ కొమర రెడ్డి తుమ్మనపల్లి శ్రీనివాస్



వరంగల్ జిల్లా మార్చి 4 న్యూస్ గత 20 సంవత్సరాలు నుండి కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ చైర్మన్గా మరియు డైరెక్టర్లుగా కొమ్మాల సూర్య తండా, విశ్వనాథపురం,అనంతారం గ్రామ పరిధిలోని ప్రజలను ఎన్నుకోవడం జరిగింది. ఎందుకనగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఈ నాలుగు గ్రామపంచాయతీ పరిధిలో ఉంది మరియు ఈ గ్రామపంచాయతీ ప్రజలు దేవాలయ అభివృద్ధి గురించి ఎప్పుడు అందుబాటులో ఉంటారు కాబట్టి వారిని ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తుంది గత సంవత్సరం దేవాలయ కమిటీ డైరెక్టర్లుగా ఇతర గ్రామపంచాయతీ సభ్యులను ఎవరికి తెలియకుండా వారి స్వార్థపు సొంత నిర్ణయంతో దేవాలయ కమిటీ డైరెక్టర్లను నిర్ణయించారు మరల అదే పంతాతో ఇతర గ్రామపంచాయతీ ప్రజలను దాదాపు పదిమంది సభ్యులను నిర్ణయించారు ఇదెక్కడి న్యాయం శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయం మా నాలుగు గ్రామపంచాయతీ శివారులోనిది కాబట్టి డైరెక్టర్లుగా మా గ్రామపంచాయతీ పరిధిలో ఉండే సభ్యులు మాత్రమే ఉండాలి గత 20 సంవత్సరాలుగా ఎప్పుడు లేని ఈ ఆనవాయితీ ఇప్పుడెక్కడిది ఎందుకు వారి సొంత స్వార్థపు లబ్ధి కోసం నాలుగు గ్రామపంచాయతీ ప్రజల గొంతుకను నొక్కుతున్నారు... వారికి అనుకూలంగా ఉన్న వ్యక్తులను మాత్రమే ఎన్నుకొని ఇతరులకు అవకాశం కల్పించడం లేదు ఎందుకు అలా అయితే గీసుకొండ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీలో ఈ నాలుగు గ్రామపంచాయతీ ప్రజలకు అవకాశం ఎందుకు లేదు ఎందుకనగా ఆ దేవాలయం మా నాలుగు గ్రామపంచాయతీ శివారులో లేదు కాబట్టి మాకు అవకాశం లేదు అలానే మా కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మా నాలుగు గ్రామపంచాయతీ శివారులోనిది కాబట్టి మ నాలుగు గ్రామపంచాయతీ ప్రజలకు మాత్రమే ఆలయ కమిటీ డైరెక్టర్లుగా అవకాశం ఉండాలి ఇతర గ్రామపంచాయతీ సభ్యులకు అవకాశం ఎందుకు ఇవ్వాలి వెంటనే దేవాలయ కమిటీ డైరెక్టర్లను రద్దుచేసి మా నాలుగు గ్రామపంచాయతీ సభ్యులకు పూర్తి అవకాశం కల్పించాలి అలానే ఇందిరమ్మ కమిటీ సభ్యుల విషయంలో సూర్య తండా గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నిర్ణయించి ఇచ్చిన సభ్యుల పేర్లు కాకుండా మండల సమన్వయ కమిటీ సభ్యులు వారికి అనుకూలంగా ఉన్న వారి పేర్లను నిర్ణయించి సూర్య తండా గ్రామ పార్టీ ఇచ్చినట్టు గ్రామ పార్టీ అధ్యక్షులు సంతకమును ఫోర్జరీ చేసి ఇందిరమ్మ కమిటీని నిర్ణయించారు ఇదెక్కడి న్యాయం నేను బంజారా బిడ్డగా మా సూర్య తండ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అనునిత్యం పోరాడుతున్న పనిలో భాగంగా తుమ్మనపల్లి శ్రీనివాస్ మా సూర్య తండ పరిధిలో వెంచర్ను వేశారు ఆ వెంచర్ అభివృద్ధి పనులకు గాను అక్రమంగా మా సూర్య తండా పంచాయితీ మొరం మట్టిని తరలిస్తున్నప్పుడు నేను ఇది తప్పు అని అడ్డుపడ్డాను అప్పటినుండి నాపై శ్రీనివాస్ కక్ష కట్టి అడుగడుగునా నువ్వు లంబడోడివి అంటూ కించపరుస్తూ, కాంగ్రెస్ పార్టీ నుండి నిన్ను సస్పెండ్ చేయిస్తా, నువ్వు ఎలా తిరుగుతావో నేను చూస్తా అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు... అలానే మా బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను గత నెల కొమ్మల శ్రీ లక్ష్మీనరసింహ ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది ఈ ఉత్సవ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా గౌరవ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారిని ఆహ్వానించడం జరిగింది. అయితే కొమరారెడ్డి బంజారాల ప్రోగ్రాం కు మీరు ఎలా వెళ్తారు అని ఎమ్మెల్యే గారిని అడ్డుకున్నారు... అలానే తండా గ్రామ పార్టీ అధ్యక్షులకు కాన్ఫరెన్స్ కాల్ ఏర్పాటు చేసి ఆ జయంతి ప్రోగ్రాం కు ఎవరు వెళ్ళద్దు ఒకవేళ వెళ్తే పార్టీ నుండి సస్పెండ్ చేయిస్తానని మా బంజారా బిడ్డలను భయభ్రాంతులకు గురి చేశాడు.. అనునిత్యం బంజారా బిడ్డల అభివృద్ధిని అడ్డుకట్ట వేయిస్తున్న కొమరారెడ్డి...ల నేను ఏదైనా కాంగ్రెస్ పార్టీలో తప్పు చేసినట్టు నిరూపిస్తే స్వతహాగా పార్టీకి రాజీనామా చేస్తాను, నేను వారు తప్పు చేసినట్టు నిరూపిస్తే పార్టీకి రాజీనామా చేస్తారా... కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క వర్గానికి చెందినది కాదు అని భానోత్ రాఘువేంద్ర పిలుపునిచ్చాడు... ఇప్పటికైనా బంజారా బిడ్డల వ్యతిరేక పనులు మానాలని భానోత్ రాఘువేంద్ర కోరారు

## అసంఘటిత కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట : పరిశ్రమలు, వివిధ రంగాల్లో పనిచేసే అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని,ఈనెల ఆరవ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మంగళవారం 73 షెడ్యూల్ ఎంప్లాయ్ మెంట్స్ డ్రాఫ్ట్ కనీస వేతనాలు జీవోలను సవరించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక పెట్రోల్ బంకులు,షాపులు,పరిశ్రమలు లో కార్మికులను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుని విస్తృత ప్రచారం నిర్వహించారు.

# నాలుగు ఆస్కార్ అవార్డులు గెలుచుకున్న మొదటి వ్యక్తి?




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 4

'అనోరా' దర్శకుడు సీన్ బేకర్ ఒకే చిత్రానికి నాలుగు ఆస్కార్ అవార్డులను గెలుచుకున్న తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. 97వ అకాడమీ అవార్డులలో, బేకర్ ఉత్తమ ఒరిజినల్ స్క్రీన్ ప్లే, ఉత్తమ ఎడిటింగ్, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ చిత్రం విభాగాలలో ఆస్కార్ అవార్డులను గెలుచుకున్నాడు. ఆయన తన తోటి నిర్మాతలు అలెక్స్ కోకో, సమంతా క్వాన్లతో కలిసి ఉత్తమ చిత్ర ఆస్కార్ అవార్డును పంచుకున్నారు.

# కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని త్వరలోనే అమలుచేయనుందని, ఇందుకు సంబంధించిన గైడ్ లైన్స్ ను త్వరలోనే ప్రకటిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 4

తల్లికి వందనం పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. తల్లికి వందనం పథకానికి బడ్జెట్ లో రూ. 9,407 కోట్లు కేటాయించినట్లు మంత్రి నారా లోకేష్ తెలిపారు.


# ఏ కృష్ణారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పటాన్చెరువు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 4

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోదరుడు రాష్ట కాంగ్రెస్ సీనియర్ యువ నాయకులు ఆపద్బాంధవుడు ఏనముల కృష్ణారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వారి కార్యాలయం హైదారాబాద్ లో శాలువాతో సన్మని0చిన సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి %ఁ% పటాన్ చేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోల్కురి నరసింహ రెడ్డి మాజీ రాష్ట సర్పంచుల ఫోరం అధ్యక్షులు డోకూర్ రామ్మోహన్ రెడ్డి తదితరులు

# మరో భారీ ఎన్కౌంటర్ ముగ్గురు నక్సల్స్ మృతి



చతిస్గడ్/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 4

ఛత్తీస్‌గఢ్‌లోని ధామ్‌తారిజిల్లాలో భారీఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు నక్సల్స్ మృతిచెందగా.. మరికొందరికి గాయాలయ్యాయి. నక్సలైట్ శిబిరాన్ని డి ఆర్ జి సైనికులు ధ్వంసం చేశారు. ఖల్లారి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదగిరి అడవుల్లో ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. కొండ ప్రాంతంలో 25 నుంచి 30 మంది నక్సలైట్లు ఉన్నట్లు సమాచారంతో భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి

# మహిళా సంఘాలు నిర్వహించే ఆర్టీసీ బస్సుల నమూనా










హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 4

మంత్రి సీతక్క చొరవతో స్వయం ఉపాధి నుంచి పదుల సంఖ్యలో ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగుతున్న మహిళా సంఘాలు మంత్రి సీతక్క ప్రోత్బలంతో ఎన్నో వ్యాపారాల్లో రాణిస్తున్న మహిళా సంఘాలు ఈ ఏడాది అనుభవాలతో, మరిన్ని వ్యాపారాల్లోకి మహిళలను ప్రోత్సహిస్థామన్న సీతక్క


# శాసనసభ సభ్యులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 4

పురుషులకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలు. మహిళలకు బ్యాడ్మింటన్, త్రోబాల్, టగ్ ఆఫ్ వార్ పోటీలు. చీఫ్ విప్‌లు, విప్‌లకు పేర్లు ఇవ్వాలని స్పీకర్ అయ్యన్న వెల్లడి. ఈనెల 18, 19, 20 తేదీల్లో శాసనసభ సభ్యులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు. ఈ మేరకు శాసనసభలో ప్రకటించిన:లి స్పీకర్ అయ్యన్నపాత్రుడు.

# ఎయిర్ పోర్టులో కన్నడ సినీ నటి రన్యా రావు నుండి 14.8 కిలోల బంగారం స్వాధీనం



బెంగళూరు హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 4

బెంగళూరు ఎయిర్ పోర్టులో దుబాయ్ నుండి వచ్చిన కన్నడ సినీ నటి రన్యా రావు నుండి 14.8 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్న డి ఆర్ ఐ అధికారులు అనతరం ఆమెను అదుపులోకి తీసుకున్న అధికారులు ఆమె తరుచుగా దుబాయ్ వెళ్లి వస్తున్నట్టుగా గుర్తించిన అధికారులు.గత 15రోజుల్లో4 సార్లు దుబాయ్ వెళ్లిన రన్యా

# సింగర్ కల్పనకి స్వల్ప అస్వస్థత

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 4 రెండు రోజులుగా డోర్ ఓపెన్ చేయకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చిన అపార్ట్ మెంట్ వాసులు పోలీసుల సహాయంతో డోర్ ఓపెన్ చేసిన అపార్ట్ మెంట్ వాసులు.. స్పృహకోల్పోయి ఉండటంతో స్థానిక ఆస్పత్రిలో చేర్చిన పోలీసులు వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్న సింగర్ కల్పన నిజాంపేట్ వర్టెక్స్ ప్రీ విలేజ్ లో నివాసం ఉంటున్న గాయని కల్పన.




# ఈనెలలోనే మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటిస్తాం!

## కెజి టు పిజి పాఠ్య పుస్తకాల్లో మార్పులు

## పాఠశాలల్లో వార్షికోత్సవాలను నిర్వహిస్తాం

## కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో మంత్రి లోకేష్

అమరావతి నివాస్ న్యూస్ మార్చ్ 4

అమరావతి ఈనెలలోనే మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఉండవల్లి నివాసంలో కూటమి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సంస్కరణల అమలుకు సంబంధించి పాఠశాల విద్యలో తేనున్న మార్పులపై మంత్రి లోకేష్ వివరిస్తూ... ఈ ఏడాది క్లస్టర్ రీ మ్యాపింగ్, జిఓ 117 రద్దు, టీచర్స్ ట్రాన్స్ ఫర్ యాక్ట్, ఉపాధ్యాయుల పదోన్నతుల, మౌలిక సదుపాయాల ఏర్పాటుపై రూట్ మ్యాప్ ఇచ్చారు. సంస్కరణలు పకడ్బందీగా అమలు చేయగలగితే వచ్చే ఏడాది నుంచే ఫలితాలు ప్రారంభమవుతాయని చెప్పారు. సంస్కరణలను లాజికల్ గా ముందుకు తీసుకెళ్లాల్సి ఉందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని ముందుకు తీసుకెళు న్నామని, ఇందులో భాగంగా యూనిఫామ్స్, బుక్స్, అకడమిక్ కేలండర్ పై ఎక్కడా పార్టీ ఫ్లేవర్ లేకుండా చేశామని చెప్పారు. శాసనసభ్యుల విజ్ఞప్తిపై పాఠశాలల్లో వార్షికోత్సవాలను నిర్వహిస్తామని చెప్పారు.

ఎమ్మెల్యేల చొరవ కూడా అవసరం

జిఓ 117 రద్దు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి శాసనసభ్యులు చొరవచూపాల్సి ఉందని మాజీమంత్రి కొణతల రామకృష్ణ చెప్పారు. పాఠశాలల్లో కనీస సంఖ్య ఉండేలా వారు చొరవచూపితే ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నుయ విధానం అమలవుతుందని తెలిపారు. మరో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ... శివారు గ్రామాలు ఎక్కువగా ఉన్నచోట్ల ట్రాన్స్ పోర్టేషన్ కు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. జనసేన శాసనసభ్యురాలు లోకం మాధవి మాట్లాడుతూ... మోడల్ ప్రైమరీ స్కూలుకు కనీస విద్యార్థుల సంఖ్య 45గా నిర్ణయించాలని కోరారు. కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... గురుకుల పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వస్తున్నందున వాటిని పెంచే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ... ప్రభుత్వ స్కూళు ,, కళాశాలల విద్యార్థులకు ఎంసెట్,ఐఐటి వంటి కోచింగ్ నిర్వహించాలని విజ్ఞప్తిచేశారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ ఇప్పటికే ఇంటర్ విద్యార్థులకు ఇన్ పుట్ మెటీరియల్స్ అందజేస్తున్నామని, కోచింగ్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని



తెలిపారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడతూ... జిఓ 117పై కలెక్టర్లు, సబ్ కలెక్టర్లతో సమావేశం ఏర్పాటుచేసి, సమన్వయం చేసే బాధ్యత అప్పగించాలని అన్నారు.

గిరిజన ప్రాంతాల స్కూళ్లపై శ్రద్ధవహించండి

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వస్కూళ్లలో సౌకర్యాలపై బ్రాండింగ్ చేయాలని అన్నారు. విశాఖ ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ... కార్పొరేషన్ పరిధిలోని పెద్ద హైస్కూళ్లలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వస్కూళ్లలో సీట్లు కావాలని మా వద్దకు రికమండేషన్ లెటర్ల కోసం తల్లిదండ్రులు వచ్చే పరిస్థితి రావాలని ఆకాంక్షించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... డిసిసిబిల్లో ఉన్న సిజిఎఫ్ నిధులను సర్కారీ స్కూళ్లలో మౌలిక సదుపాయాలకోసం వినియోగించాలని సూచించారు. ఎన్ఆర్ఐలు సాయం అందించడానికి ఆన్ లైన్ విధానాన్ని చేపట్టాలని అన్నారు. మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ. గిరిజన ప్రాంతాల్లో స్కూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ.గతంలో స్కూలు యూనిఫామ్స్ చాలీచాలని విధంగా క్లాత్ ఇచ్చారని, 3జతలకు సరిపడా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినుకొండ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు మాట్లాడుతూ. వైసిపి పాలనలో ప్రభుత్వ స్కూళ్ల ఇమేజ్ పడిపోయిందని తెలిపారు. స్కూళ్లు, కళాశాలల్లో వార్షికోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ. అదనపు తరగతి గదుల నిర్మాణానికి కాంప్రెహెన్సివ్ ప్లాన్ అమలుచేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఆముదాల వలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ. సంస్కరణల అమలులో తల్లిదండ్రులను భాగస్వాములను చేయాలని కోరారు.

# ఇప్పటికే ఈగల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, మత్తుపదార్థాల కట్టడికి చర్యలు తీసుకొంటున్న ప్రభుత్వం తాజాగా కీలక ముందడుగు వేసింది.

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

మార్చ్ 4 రాష్ట్రంలో గంజాయి సరఫరా కేసుల్లో పట్టుబడే వ్యక్తుల కుటుంబాలకు సంక్షేమ పథకాలు తొలగించేందుకు నిర్ణయించింది. గత వైసీపీ ప్రభుత్వంలో సుమారు 1800మంది, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో 2500మంది వరకూ గంజాయి కేసుల్లో పట్టుబడ్డారు. సాగు చేస్తూ, సరఫరా చేస్తూ, విక్రయిస్తూ పట్టుబడిన వారిలో మన రాష్ట్రానికి చెందిన వారి ఆధార్ కార్డులు సేకరించి ఆయా వ్యక్తుల కుటుంబ సభ్యులకు ఏ ఒక్క సంక్షేమ పథకం ఇవ్వరాదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆఖరికి వృద్ధులకు పెన్షన్ ఉన్నా నిలిపివేసేందుకు కసరత్తు చేస్తోంది. గంజాయి, మత్తు కట్టడిపై ఏర్పాటైన మంత్రివర్గ ఉ




పసంఘం గతంలోనే ప్రభుత్వానికి ఈ సిఫారసు చేసింది. గంజాయి వల్ల యువత నిర్వీర్యమైపోతోందని, భావితరాల భవిష్యత్తు, యువత, పిల్లల జీవితాలను దృష్టిలో పెట్టుకుని ఇటువంటి కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పడం లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ నిర్ణయంపై అధికారిక ప్రకటన చేసి ప్రజాభిప్రాయం కోరిన తర్వాతే అమలు చేయనున్నట్లు తెలిసింది.

# కోహ్లీ కీలక ఇన్నింగ్స్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు టీమిండియా

హైదరాబాద్ నివాస్ న్యూస్

మార్చి 4 టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకుంది. కింగ్ కోహ్లీ (84) కీలక ఇన్నింగ్స్‌తో పాటు శ్రేయస్ అయ్యర్ (45), కేఎల్ రాహుల్ (42) సమయోచితంగా రాణించడంతో ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌లో ఆస్ట్రేలియాపై టీమిండియా నాలుగు వికెట్ల తేడాతో గెలుపొందింది. అక్షర్ పటేల్ (27), రోహిత్ శర్మ (28) కూడా చెప్పుకోదగిన స్కోర్లు సాధించారు. చివర్లో హార్దిక్ పాండ్యా (28) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో ఆస్ట్రేలియా నిర్దేశించిన లక్ష్యాన్ని టీమిండియా 48.1 ఓవర్లలోనే ఛేదించింది. ఆదివారం దుబాయ్‌లో జరగబోయే ఫైనల్ మ్యాచ్‌లో తలపడబోతోంది.

అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా 264 పరుగులు సాధించింది. స్టీవ్ స్మిత్ (73), అలెక్స్ క్యారీ (61) రాణించడంతో ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 264 పరుగులు చేసింది. భారత్ ఎదుట 265




పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (39), మిడిలార్డర్‌లో లంబుషేన్ (29) కూడా రాణించారు. టీమిండియా బౌలర్లలో మహ్మద్ షమీ మూడు వికెట్లు తీశాడు. వరుణ్ చక్రవర్తి, జడేజా రెండేసి వికెట్లు పడగొట్టారు. అక్షర్, హార్దిక్ ఒక్కో వికెట్ తీశారు.

265 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఆరంభంలో కాస్త తడబడింది. రోహిత్ ఇచ్చిన రెండు క్యాచ్‌లను ఆసీస్ ఫీల్డర్లు వదిలేశారు. గిల్ (8) స్వల్ప స్కోరుకే అవుటయ్యాడు. అయితే ఆ తర్వాత కోహ్లీ, శ్రేయస్ వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు. సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్ట్రైక్ రొటేట్ చేశారు. శ్రేయస్ తర్వాత వచ్చిన అక్షర్, కేఎల్ రాహుల్ కూడా కోహ్లీతో భాగస్వామ్యాలు నెలకొల్పి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించారు. కాగా, బుధవారం లాహోర్‌లో జరబోయే సెమీస్‌లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు తలపడతాయి. ఆ మ్యాచ్‌లో గెలిచే జట్టు ఆదివారం టీమిండియాతో ఫైనల్‌లో తలపడనుంది.

# జగనన్న టిడ్కో ఇళ్లను పూర్తి చేయండి



అనంతపురం :నివాస్ న్యూస్ ప్రతినిధి గత ప్రభుత్వంలో జగనన్న ఇళ్లు, అంతకు ముందు టిడిపి ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల పేరుతో కోట్ల రూపాయల వెచ్చించి నిర్మాణాలు చేపట్టిన గృహాలను వెంటనే పూర్తి చేసి పేదలకు అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి రాంభూపాల్ డిమాండ్ చేశారు. అనంతపురం రూరల్ మండలంలోని కొడిమి, ఆలమూరు గ్రామాల్లో పేదల కోసం నిర్మించిన జగనన్న కాలనీలను సిపిఎం బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ అనంతపురం అర్బన్‌లో సుమారు పదివేల మంది పేదలు జగనన్న ఇళ్లకు అర్హులుగా ఎంపికయ్యారన్నారు. వారికి కొడిమి, ఆలమూరు పంచాయతీల్లో స్థలాల కేటాయించి నిర్మాణాలు చేపట్టారని, ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం ముగిసినా కొడిమి దగ్గర ఒక్క ఇల్లైనా పూర్తి కాలేదని తెలిపారు. ఆలమూరు దగ్గర 7,500 ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇక్కడ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం ఇచ్చే మొత్తం సరిపోదంటూ లబ్ధిదారుల నుంచి అదనంగా కాంట్రాక్టర్ రూ.35 వేలు వసూలు చేశారని చెప్పారు. డబ్బులు తీసుకున్నా ఆలమూరు కాలనీలో పది శాతం ఇళ్లు కూడా పూర్తి కాలేదన్నారు. నిర్మాణం పూర్తయిన వంద ఇళ్లకు మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు పూర్తిగా ఆగాయన్నారు. ఈ నిర్మాణాల కోసం కొడిమి, ఆలమూరు దగ్గర లక్షల విలువ చేసే ఐరన్ తుప్పు పట్టిందని తెలిపారు. అక్కడి ఇసుక, కంకర, ఐరన్ యథేచ్ఛగా దొంగలిస్తున్నా అడిగే వారు లేరన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం జెఎన్‌టియు కళాశాల వద్ద టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని, 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ నిర్మాణ పనులను ఆపేసిందని తెలిపారు. పేదవారికి ఇళ్లు ఇస్తామని ఆశ చూపి ప్రభుత్వం మారడంతో వారి ఆశలపై నీళ్లుచల్లుతున్నారని అన్నారు. పూర్తికాని టిడ్కో ఇళ్లకు లబ్ధిదారులు కంతులు చెల్లించాలని పేదలకు బ్యాంకులు నోటీసులు పంపుతున్నారన్నారు. నేటి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జగనన్న, టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి పేదలకు వాటిని పంపిణీ చేయాలని కోరారు. లేకుంటే లబ్ధిదారుల పక్షాన సిపిఎం పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మన్నీల రామాంజనేయులు, రాప్తాడు కార్యదర్శి పోతులయ్య, స్థానిక నాయకులు నాగార్జున పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఫెస్ట్ లో ఎస్.ఆర్.జి.ఇ.సి క్రీడాకారుల ప్రతిభ



గుడ్లవల్లేరు (కృష్ణా) నివాస్ న్యూస్ ప్రతినిధి స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ టీములు ఎస్.ఆర్.ఎం.ఎపి యూనివర్సిటిలో ఫిబ్రవరి 27, 28 – మార్చి 1 వ తారీఖులలో నేషనల్ లెవల్ స్పోర్ట్స్ ఫెస్ట్ లో మహిళల వాలీబాల్, కబడ్డీ లో ప్రధమ స్థానం, పురుషుల మహిళల కంబైన్డ్ చెస్ లో ప్రధమం, పురుషుల కబడ్డీలో ద్వితీయ స్థానం సాధించారు. అంతేకాకుండా జి.నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ హైదరాబాద్ లో నిర్వహించిన నేషనల్ ఫెస్ట్ లో మహిళల ఖోఖో విభాగంలో ద్వితీయ స్థానం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ కళాశాల టీములు అన్ని రకాల క్రీడా పోటీలలో జె.ఎన్.టీ.యూ పోటీలలో మరియు ఇతర క్రీడా పోటీలలో విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తున్నారని తెలిపారు .ఈ బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాల వ్యాయామ అధ్యాపకులు ఎం.శివ శంకర్, జి.వెంకటేష్, డి.పూజితలు, కళాశాల యాజమాన్యము, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ఎం.ఆర్.సి. హెచ్.శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, వివిధ విభాగాధిపతులు, ప్రొఫెసర్స్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



ముద్దనూరు (కడప) :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రకృతిలో లభించే సహజ సిద్ధమైన ఎరువులతో పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి రైతులకు సూచించారు. బడుగువారిపల్లె,అరవేటిపల్లె గ్రామాల్లో మంగళవారం ఎఒ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. ద్రవ జీవామృతం తయారు చేసే పద్ధతి పని చేసే విధానం గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి సాగు చేసిన అలసంద పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి నుండి పంటను కాపాడుకోవడం కోసం పసుపు రంగు జిగురు,బ్లూ రంగు అట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులు ఈకేవైసి పూర్తి చేయించుకోవాలన్నారు. రైతు రిజిస్ట్రేషన్ కానీ రైతులు వెంటనే రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి రైతు రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నుజహాత్,రామసుధ,ముని భూపాలుడు, పుష్పావతి పాల్గొన్నారు.

# ప్రాథమిక బడులు విచ్ఛిన్నం



జామి :నివాస్ న్యూస్ ప్రతినిధి నూతన విద్యా విధానం అమలుకు కూటమి ప్రభుత్వం పావులు కదుపుతోంది. దీంతో భవిష్యత్తులో ప్రాథమిక బడి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఒకే పంచాయతీలో ఉన్న ప్రాథమిక బడుల నుంచి 3,4,5 తరగతులను మోడల్ ప్రైమరీ స్కూళ్ల పేరిట విలీయం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగానే పాఠశాల విద్యాకమిటీల ఆమోదాన్ని తీసుకోవాలని అధికారులను ప్రభుత్వం అదేశించింది. అయితే గ్రామంలో పాఠశాల విద్యార్థులను మోడల్ ప్రైమరీ పాఠశాలలకు పంపేందుకు తల్లిదండ్రులు వ్యతిరేకిస్తున్నారు. జామి మండలంలో 50 ప్రభుత్వ బడుల్లో సుమారుగా 2,780మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి సుమారు 200కు పైగా ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారు. నూతన విద్యా విధానం అమల్లో భాగంగా ప్రాథమిక బడుల ఉనికిని కనుమరుగు చేసే చర్యలకు నాడు వైసిపి ప్రభుత్వం, నేడు టిడిపికూటమి ప్రభుత్వం పూనుకున్నాయి. గత ప్రభుత్వం అమలు చేసిన 117జీవోను రద్దు చేసి, ఫౌండేషన్ బడులు ఏర్పాటు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం చెబుతోంది. కానీ 117 జీవోనే దొడ్డిదారిన అమలు చేసేందుకు సిద్ధమైంది. అందులో భాగంగానే ఒకే పంచాయతీలో ఉన్న ప్రాథమిక బడుల్లో 3,4,5 తరగతులను వేరు చేసి, ఒక మోడల్ ప్రైమరీ పాఠశాలలో కలిపేయాలని ప్రతిపాదనలు సేకరిస్తుంది. ఈ లెక్కన మండల కేంద్రమైన జామి మాధవరాయమెట్ట ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 తరగతి విద్యార్థులను నెయ్యిల వీధి మోడల్ ప్రైమరీ స్కూలులో విలీనం చేసేందుకు రంగం సిద్ధం చేసింది. అదే జరిగితే, నేషనల్ హైవే దాటి, రెండు కిలోమీటర్ల దూరం విద్యార్థులు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. అందుకు అక్కడ తల్లిదండ్రులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. భీమసింగి పంచాయతీలో పాఠశాల విషయమై, చెరువులోపల, యాతపాలెం, చిల్లపాలెం బడుల నుంచి 3,4,5 తరగతులను తరలించే ప్రతిపాదనలను విద్యా కమిటీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. లొట్లపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్‌కు అలమండ సంత, లొట్లపల్లి పాఠశాలల విద్యార్థులను తరలించేందుకు సిద్ధం చేశారు. కానీ అక్కడ అదే పరిస్థితి. మరోవైపు మోడల్ ప్రైమరీ పాఠశాలల ఏర్పాటు ప్రక్రియలో సుమారుగా 15 నుంచి 20మంది వరకు టీచర్ పోస్టులు ఖాళీ కానున్నాయి. ఆ సంగతి అంటుంచితే, మోడల ప్రైమరీ స్కూళ్ళ ఏర్పాటు పేరుతో విద్యార్థులకు చేరువుగా ఉన్న ప్రస్తుత ప్రాథమిక పాఠశాలలను బేసిక్ ప్రాథమిక పాఠశాలలు (బిపిఎస్)గా మార్చి, భవిష్యత్తులో వాటి ఉనికిని దెబ్బతీసే ప్రమాదం పొంచి ఉందని మేధావులు అంటున్నారు.ప్రాథమిక బడులకు ప్రమాదం కూటమి ప్రభుత్వం చెబుతున్నట్లు ప్రాథమిక బడులను పెద్ద ఎత్తున బేసిక్ ప్రాథమిక బడులుగా మారడం ఖాయం. దీంతో కొద్ది రోజులకు ప్రాథమిక ఉనికిని దెబ్బతీసి భవిష్యత్తులో వాటిని కనిపించకుండా చేయడమే ఎన్ఇపి ఉద్దేశం. బేసిక్ బడులుగా మారిస్తే, మండలంలో చింతాడ, పావాడ, జాగారం ఇలా సగానికి పైగా, ప్రాథమిక పాఠశాలల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు ఖాళీ అవుతారు. ఆ తరువాత విద్యార్థులు లేరన్న సాకుతో వాటికి సులువుగా మూసేయ్య వచ్చన్నది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. ఈ నేపథ్యంలోనే విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

సమగ్ర చర్చ జరగాలి

ప్రభుత్వం 117 జీవోను రద్దు చేసి, మోడల్ ప్రైమరీ బడులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజల్ని నమ్మించడం బూటకం మాత్రమే. ఎన్ఇపి అమల్లో భాగంగా చేస్తున్న ఈ చర్యలపై మేధావులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలతో సమగ్ర చర్చ జరపాలి. విద్యను ఆర్థిక లాభాల కోణంలో చూడగూడదు. దళిత, గిరిజన, పేదల కుటుంబాలకు దోహదపడే ప్రాథమిక బడుల ఉనికిని రకరకాల పేర్లతో దెబ్బతీయడం వారికి విద్యను దూరం చేయడం తప్ప మరొకటి కాదు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆలోచన మారాలి.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా యోగా శిక్షణా కార్యక్రమం




కడప :నివాస్ న్యూస్ ప్రతినిధి మహిళలు శారీరకంగా మానసికంగా దలఢంగా ఎదిగేందుకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని స్టేప్ సీఈవో సి. సాయి గ్రేస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక మహిళ శక్తి కేంద్రం లో మంగళవారం అంగన్వాడి వర్కర్లు? మెప్మా పరిధిలోహెుగల మహిళ సంఘాలకు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి గ్రేస్ మాట్లాడుతూ ప్రతి మహిళ యోగ తప్పకుండా చేయాలని సూచించారు. విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా మహిళా, శిశు సంక్షేమ, మహిళా సాధికారిక అధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ మన శరీరం, శరీరంలో జరిగే మార్పులను కొన్ని సిగల్స్ ద్వారా మనకు కొన్ని అలెర్ట్ ను ఇస్తుందని, అది గమనించి వెంటనే చర్యలు తీసుకుంటే చాలా వరకు రుగ్మతలను నివారించవచ్చునని తెలియజేశారు. మహిళ పని చేసే చోట కావచ్చు, ఇంట్లో పనుల వచ్చు కానీ చాలా వరకు ఒత్తిడికి లోనూ అవుతూ ఉంటారని, ఆ ఒత్తిడిని నివారించాలి అంటే యోగా చాలా ఉపయోగపడుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యోగానిపుణులు డాక్టర్ ఆర్ రంగనాథరెడ్డి మాట్లాడుతూ "యోగ" భారతీయ సంస్కృతిలో భాగమైన ఒక ప్రక్రియ అని, ప్రపంచానికి భారత్ ఇచ్చిన కానుక యోగ అని, మానవుల దేహాన్ని, మనసును సంతులనం చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చేది యోగ అని అన్నారు. వేలాది సంవత్సరాలుగా నిరూపితమవుతూనే ఉందని. అందుకే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో అన్ని వర్గాల ప్రజలు యోగాను ఆచరిస్తున్నారని అన్నారు. ఆధునిక జీవన శైలి కారణంగా ఎదురవుతున్న అనేక రుగ్మతలను నివారించగలిగే శక్తి, స్వస్థత కలిగించే శక్తి యోగాకు ఉందని అన్నారు. ముఖ్యంగా మహిళల్లో మానసిక సామర్థ్యాన్ని పెంచడానికి యోగా చక్కటి సాధన అని తెలిపారు.అనంతరం మహిళల చేత యోగాసనాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, ధ్యానం తదితర యోగ ప్రక్రియలను సాధన చేయిస్తూ వాటి ప్రయోజనాలను మరియు వాటి వెనకున్న శాస్త్రీయ దృక్పథాన్ని వివరించారు. కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 6న ఆశా వర్కర్ల చలో విజయవాడ



నందికొట్కూరు టౌన్ (నంద్యాల) :నివాస్ న్యూస్ ప్రతినిధి ఆశా కార్యకర్తల హక్కుల సమస్యల పరిష్కారం కోసం 6 వ తేదీన చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆశా వర్కర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే మార్గం అని అందుకు 6 వ తేదీన తారీఖున ఆశ కార్యకర్తలు పెద్ద ఎత్తున చలో విజయవాడకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒకపక్క న్యాయస్థానాలు కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని చెప్పుతున్నప్పటికీ న్యాయస్థానాల మాటలు లెక్కచేయకుండా కార్పోరేట్ శక్తులకు దేశ సంపదను దోచి పెడుతుందని ఆయన మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుకూలంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశలుగా మార్పు చేయాలని, ఒప్పందం జీవోలు అన్ని వెంటనే విడుదల చేయాలని, ఏఎన్ఎం శిక్షణ పొందిన వారికి పర్మనెంట్ పోస్టు ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలని, దశలవారీగా ఆశ వర్కర్స్ కు ఏఎన్ఎం శిక్షణ ఇవ్వాలని సర్టిఫికెట్ ఇవ్వాలని, ఆరోగ్య రంగానికి బడ్జెట్ లో నిధులు పెంచాలని భద్రతా చట్టం చేయాలని, డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలకు సంబంధం లేని పనులు చేయించరాదని తదితర సమస్యలు పరిష్కారం కొరకు ఈనెల 6 వ తేదీన తారీఖున చలో విజయవాడ కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నామని అందుకు మండలంలోని ప్రతి ఆశ కార్యకర్త హాజరు పై తమ హక్కులు సాధించుకోవాలని అన్నారు. అనంతరం జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ యశస్విని, జూపాడుబంగ్లా ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బాస లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాంబాబు. ఆశ కార్యకర్తలు భారతి, లక్ష్మీదేవి, రాణమ్మ, బాలమ్మ, ఈశ్వరమ్మ ,ప్రమీల,సావిత్రమ్మ, మరియమ్మ, జయమ్మ , నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడరా?



సాలూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి 'పట్టణంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు మురికివాడల్లో మహిళలు చెప్పిన సమస్యలు నాకు ఇంకా గుర్తున్నాయి, సామాజిక మరుగుదొడ్ల వినియోగంలో లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు నాతో చెప్పారు, మహిళలు ఆత్మగౌరవం కాపాడలేని స్థితిలో ఉన్నందుకు చింతిస్తున్నా, వారం రోజుల్లో పట్టణంలోని సామాజిక మరుగుదొడ్లు మరమ్మతు చేయాలి, నిధులు లేకపోతే జిల్లా కలెక్టర్‌ను అడిగి నేను మంజూరు చేయిస్తా' అని సాక్షాత్తూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన రోజు అన్నారు. మంత్రిగా ఆమె పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కొద్ది రోజుల్లోనే మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ మంత్రి సంధ్యారాణి చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ పట్టణ ప్రజలకు గుర్తున్నాయి. దాదాపు 8నెలల క్రితం ఆమె మున్సిపల్ అధికారులకు వారం రోజుల్లో సామాజిక మరుగుదొడ్ల మరమ్మతు చేయాలని అల్టిమేటం ఇచ్చారు. పట్టణంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న మురికివాడల్లో సామాజిక మరుగుదొడ్లు నిర్మించారు. దాదాపు 20 ప్రదేశాలలో ఉన్న మరుగుదొడ్లు మరమ్మతుకు నోచుకోక నిరుపయోగంగా వున్నాయి. దీని ఫలితంగా ఆ మురికివాడల్లో నివసించే మహిళలు బహిర్భూమికి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. సుమారు రెండేళ్లుగా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మరుగుదొడ్ల తలుపులు ఛిద్రమవ్వడం, రన్నింగ్ వాటర్ సౌకర్యం లేకపోవడంతో అవి వినియోగంలో లేవు. ఈ మరుగుదొడ్ల మరమ్మతు పనులకు రూ.20లక్షల నిధులు అవసరమని ఇంజినీరింగ్ అధికారులు అంచనా వేశారు. అయితే మరుగుదొడ్ల మరమ్మతులకు అవసరమైన నిధులు మున్సిపాలిటీ ఖజానా లేవు. మున్సిపల్ జనరల్ ఫండ్‌లో ఉన్న నిధులు మున్సిపాలిటీలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలకే సరిపోవడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో సామాజిక మరుగుదొడ్లు మరమ్మతు చేయలేమని అధికారులు ఎప్పుడో చేతులెత్తేశారు. ఈ విషయాన్ని మంత్రి సంధ్యారాణి దృష్టికి కూడా తీసుకెళ్ళారు. నిధులు లేకపోతే జిల్లా కలెక్టర్‌ను అడిగి తీసుకొస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఆమె జిల్లా కలెక్టర్‌ను అడిగారా, అడిగినా కలెక్టర్ నిధులు లేవన్నారేమో గాని సామాజిక మరుగుదొడ్ల మరమ్మతు పనులు మాత్రం ఎక్కడా వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలాయి. మరో రెండు నెలల్లో శ్యామలాంబ గ్రామదేవత పండుగ పట్టణంలో ఘనంగా నిర్వహించనున్నారు. లక్షలాది మంది దూరపు బంధువులు, స్నేహితులు పండగకు రానున్నారు. మురికివాడల్లో నివశించే పేద మహిళలకు సామాజిక మరుగుదొడ్లే దిక్కు.అలాంటి పరిస్థితుల్లో వాటిని మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం చాలా ఉంది. మరుగుదొడ్ల మరమ్మతులకు అవసరమైన రూ.20 లక్షలు మంజూరు చేయలేని దుస్థితిలో మున్సిపాలిటీ వుందనే విషయం స్థానిక మంత్రికి తెలిసినప్పటికీ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిధులు మంజూరుకు కృషి చేయకపోవడం చర్చనీయాంశమవుతోంది. ఎనిమిది నెలలవుతున్నా మరుగుదొడ్ల మరమ్మతు పనులపై మంత్రి హామీ నీటి మీద రాత లా మిగిలింది.

# పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి వహించాలి : ఈవోపీఆర్డి ఆర్ శ్రావణ్ కుమార్



చాగల్లు (తూర్పు గోదావరి) :నివాస్ న్యూస్ ప్రతినిధి గ్రామాల్లో పారిశుద్ధ్యంపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి వహించాలని చాగల్లు మండలం ఈవోపీఆర్డి ఆర్.శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు చాగల్లు మండలంలో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఉదయం ఐదున్నర గంటల నుంచి స్థానిక క్లాప్ నేత్రాల ద్వారా ప్రతి ఇంటి నుంచి చెత్తన సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించారని పేర్కొన్నారు. గ్రామస్తులు తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా చెత్తకుండీలో వేయాలని సూచించారు. అనంతరం బిన్, బ్యాగ్ వ్యవస్థ గురించి స్థానిక మహిళలకు వివరించారు. దీనిలో భాగంగానే నెలటూరు గ్రామంలో చెత్త సేకరణ పనులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శి నెహ్రూహెు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం పాలనా దక్షతకు బడ్జెట్ అద్దం పడుతోంది.

## - రాష్ట్ర పునర్నిర్మాణానికి సీఎం కృషి చేస్తున్నారు
## - మహిళా సంక్షేమానికి బడ్జెట్ లో పెద్దపీట వేశారు
## - 2025-26 ఆర్థిక బడ్జెట్ లో నెల్లూరు జిల్లాకు భారీ కేటాయింపులు
## - ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో నిత్యం ప్రజా సేవలో ఉంటాం

కోవూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 3 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌పై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రశంసలు గుప్పించారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు పాలనా దక్షతను కొనియాడారు. ఈ మేరకు సోమవారం బడ్జెట్‌పై సమావేశం సందర్భంగా ఆమె అసెంబ్లీలో మాట్లాడారు 2025-26 బడ్జెప్ పై సభలో తనకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్, పాలనా దక్షతకు బడ్జెట్ అద్దం పడుతోందని, పేదలను బలోపేతం చేసే విధంగా బడ్జెట్ రూపొందించారన్నారు. చంద్రబాబు రూపకల్పన చేసిన స్వర్ణాంధ్ర - విజన్ 2047ను సాకారం చేసే దిశగా బడ్జెట్ ఉందన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన, నిర్లక్ష్యంతో ఆర్థికంగా కుదేలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక పరిపుష్టిని కలిగించే విధంగా బడ్జెట్ రూపొందించినందుకు సభా ముఖంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు చేయడం ద్వారా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థమవుతోందని స్పష్టం చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పంచాయతీరాజ్, జల వనరులు, రహదారుల అభివృద్ధి, పింఛన్లు, ఐటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా సంక్షేమానికి ఉదారంగా కేటాయింపులు జరిపి అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను నిరూపించారన్నారు బడ్జెట్ లో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసిందని, మహిళా శిశు సంక్షేమానికి రూ.4332 కోట్లు కేటాయించడం గర్వించదగిన విషయమని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇప్పటికే దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తూనే, తల్లికి వందనం పథకానికి రూ.9,407 కోట్లు కేటాయించారన్నారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లకు మేలు చేసేలా అంగన్వాడీల గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025-26 బడ్జెట్ లో 60 కోట్లు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. అంగన్వాడీల నిర్వహణకు రూ.878 కోట్లు కేటాయించ



ద్వారా వాటి బలోపేతానికి సహకారం అందించారని కొనియాడారు. ఇక నెల్లూరు జిల్లాకు 2025-26 ఆర్థిక బడ్జెట్ లో భారీ కేటాయింపులు చేసిన కారణంగా సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాకు చెందిన సాగునీటి ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించారని గుర్తు చేశారు. తెలుగు గంగ ప్రాజెక్ట్ కు బడ్జెట్ లో రూ.345 కోట్లు, సోమశిల జలాశయానికి రూ.266 కోట్లు కేటాయించి అభివృద్ధికి బాటలు వేశారని ప్రశంసించారు. జిల్లాకు తలమానికమైన విక్రమ సింహపురి యూనివర్సిటీకి రూ.20.53 కోట్లు కేటాయించడం కొత్త పరిశోధనలకు తోడ్పాటు అందనుండటం సంతోషం కలిగించే అంశం. అలాగే రామాయపట్నం పోర్ట్ కు రూ.100 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద జిల్లాలో 1.77 లక్షల మంది రైతులకు రూ.247 కోట్లు పంపిణీ కాబోతున్నాయని, జిల్లాలో 12 వేల మంది మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం పెంచిన విధంగా వేట నిషేధ భృతి అందజేస్తామని స్పష్టం చేశారు. అలాగే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజక వర్గం కొవడలూరు మండలం కొడవలూరులో ఉన్న కిసాన్ సెజ్ కు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని, ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో తాను నిత్యం ప్రజా సేవలో ఉంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.


# ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అటవీ ఉత్పత్తులు కొనుగోలు

నివాస్ న్యూస్ ప్రతినిధి గుమ్మలక్ష్మీపురం :ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని జిసిసి జిల్లా మేనేజర్ యు.మహేంద్రకుమార్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన స్థానిక జిసిసి బ్రాంచ్ కార్యాలయం, బియ్యం, గ్యాస్ స్టాక్ గోదాములను ఆయన సందర్శించారు. నిత్యవసర వస్తువులు, డిఆర్ డిపోలకు కంపెనీ విధానం అమ్మకాలపై సిబ్బంది దృష్టి పెట్టాలని సూచించారు. సిబ్బంది వారికి కేటాయించిన శాండీ పాయింట్ల వద్ద చింతపండు, ఇతర అటవీ ఫలసాయాలను కొనుగోలు చేయాలని, అటవీ ఉత్పత్తులను గోదాములకు వెంటనే తరలించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మినిమం సపోర్ట్ ప్రైస్ చింతపండు కిలో రూ.36కు, అడవి తేనె కిలో రూ.300కు, నల్లజీడి కిలో రూ.35కు కరక్కాయలు రూ.20, రాగులు రూ.35, ముసిడిగ పిక్కలు రూ.100, పసుపు రూ.100, మారేడు గడ్డలు కిలో రూ.450కు ధరలు పెంచడం జరిగిందని, గిరిజన రైతులంతా సద్వినియోగం చేసుకుని అటవీ ఉత్పత్తులన్నింటిని జిసిసికి అమ్మకాలు జరపాలని కోరారు. గిరిజనుల నుంచి కొనుగోలు చేసిన వస్తువులకు వెంటనే నగదు చెల్లింపులు జరపాలని సూచించారు.

# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయిస్తూ జీవో జారీ

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 4

మొదటి విడతలో 150 మండల సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులు ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులు ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె రూ. 77, 220 చెల్లించ నున్న ఆర్టీసీ బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వనున్న ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు పరేడ్ గ్రౌండ్ వేదికగా 50 బస్సులను లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్,



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

PR&RD Department – Funding and Hiring of Buses to Telangana State Road Transport Corporation (TGSRTC) through Mandal Mahila Samakhyas (MMS) – Permission -Accorded - Orders – Issued.

PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (RD.2) DEPARTMENT

G.O.Rt.No.137 Dated: 03-03-2025.
Read the following:-

1. G.O.Rt.No.72, PR&RD (RD.2) Dept., Dt:27-01-2025.
2. From the Chief Executive Officer, SERP, Telangana, Lr.No.1612/SERP/FI/TGSRTC/2024, Dated:24-01-2025.

&&&

ORDER:

In the reference 2nd read above, the Chief Executive Officer, SERP, Hyderabad has reported that the following actions were proposed/ initiated and requested further Government for according permission as follows:-

i. 150 Mandal Mahila Samakhyas (MMS) have been identified in 17 Districts of erstwhile Khammam, Karimnagar, Mahabubnagar and Warangal Districts for purchase of 150 buses in phase-I and the remaining 450 buses in next phase.

ii. Monthly hire charges may be fixed at Rs.77,220/- i.e., @15% EMI per month per Bus to be paid by TGSRTC to the concerned Mandal Mahila Samakhyas (MMS).


2. Government after careful examination of the proposal, hereby decide to make the following observations:

i. TGSRTC has proposed for payment of EMI @ Rs.58,857/- per bus on a monthly basis @ 9.51% rate of interest on the vehicle cost @ Rs.36.00 lakhs (approximately) to Mahila Samakhyas, towards monthly hire charges of Rs.77,220/- as requested by Chief Executive Officer, SERP.

ii. With the proposal of TGSRTC to register the buses in the name of TGSRTC, payment of insurance to these buses will not arise.

iii. Since, buses are proposed to be procured by TGSRTC, constitution of procurement committee does not arise.

# భర్త వరకట్న వేధింపులు తాళలేక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 4

హైదరాబాద్ - రాయదుర్గం పీఎస్ పరిధిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య ఆరు నెలల క్రితం గోవాలో వివాహం చేసుకున్న దేవిక (35), సతీష్ రాయదుర్గం పీఎస్ పరిధిలోని ప్రశాంతి హిల్స్ లో నివాసం ఉంటు ఇరువురు సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగులుగా పనిచేస్తున్న దేవిక, సతీష్ ఆదివారం అర్ధరాత్రి ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ దేవిక సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో దేవిక ఆత్మహత్యకు పాల్పడినట్టు గుర్తించిన భర్త సతీష్ పోలీసులకు, దేవిక కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించిన భర్త సతీష్ భార్యాభర్తల మధ్య గొడవలే దేవిక ఆత్మహత్యకు కారణంగా తెలుస్తుంది భర్త వరకట్న వేధింపులే తమ కూతురి ఆత్మహత్యకు కారణమని పోలీసులకు ఫిర్యాదు చేసిన దేవిక తల్లి రామలక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న రాయదుర్గం పోలీసులు

# బాలీవుడ్ లో బడా నిర్మాణ సంస్థలో మాళవిక




సినిమా తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. మాళవిక నటించిన ఎన్నో డబ్బింగ్ సినిమాలను తెలుగు ఆడియన్స్ ఇప్పటికే చూసేశారు. మాళవిక ఇండస్ట్రీలోకి వచ్చి ఆల్రెడీ పదేళ్లు దాటుతోంది. పదేళ్ల తర్వాత అమ్మడు ఇప్పుడు తెలుగులో సినిమా చేస్తుంది. మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో మాళవిక లీడ్ రోల్ లో నటిస్తోంది. రాజా సాబ్ తర్వాత మాళవికకు తెలుగులో మరిన్ని ఛాన్సులు క్యూ కడతాయని అందరూ అంటున్నారు. ఇదిలా ఉంటే మాళవిక గతేడాది యుధ్ర అనే సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. సిద్ధాంత్ చతుర్వేది హీరోగా రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. ఇదిలా ఉంటే మాళవిక ఇప్పుడు మరో బాలీవుడ్ సినిమాకు సైన్ చేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. రొమాంటిక్ కామెడీ జానర్ లో రూపొందనున్న ఓ భారీ ప్రాజెక్టుకు మాళవిక సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఓ భారీ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించనుందని టాక్ వినిపిస్తోంది.

# రవితేజ.. పర్ఫెక్ట్ పండగ ప్లాన్

మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల వరుస అపజయాలతో వెనుకబడ్డ రవితేజ, తన తదుపరి సినిమాలకు చాలా జాగ్రత్తగా స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటున్నాడు. మాస్ జాతర అనే హై వోల్టేజ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే, తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతోంది. రవితేజ కూడా వెంకటేష్ తరహాలో టార్గెట్ సెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల వెంకటేష్ - అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏ రేంజ్ లో హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వెంకీ కెరీర్ లో బిగ్గెస్ట్ గ్రాసర్ గా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టడం విశేషం. ఈ సినిమా సక్సెస్ కావడానికి కాంబినేషన్ ఒక కారణమైతే రిలీజ్ స్లాట్ మరో ముఖ్యమైన రీజన్. ఇక రవితేజ కూడా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దిగబోతున్నాడట. సాధారణంగా సంక్రాంతి టాలీవుడ్‌కు బిగ్గెస్ట్ సీజన్. ప్రతి పెద్ద హీరో తన సినిమాను ఈ పండగ సీజన్‌లో రిలీజ్ చేయాలని చూస్తాడు.

ఇప్పటివరకు ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్, చిరంజీవి-అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌లు



ఈ ఫెస్టివల్ సీజన్ కోసం లైన్‌లో ఉన్నాయి. ఇప్పుడు ఈ పోటీకి మాస్ మహారాజా కూడా జాయిన్ అవుతుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. సంక్రాంతి సక్సెస్ రేషియోలో ఉన్న అనిల్ ఈసారి చిరంజీవితో వస్తున్నారు కాబట్టి ఆ సినిమాకు పోటీగా నిలవడం అంత ఈజీ కాదు. అయితే రవితేజ కూడా ఓ ప్లానింగ్ తోనే వస్తున్నాడు. తన కొత్త సినిమాను క్లాస్ మేకర్ కిషోర్ తిరుమల దర్శకత్వంలో చేయబోతున్నాడనే న్యూస్ కన్ఫర్మ్ అయింది. కిషోర్ తిరుమల సినిమాలకు యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉంటుంది.

నేను శైలజ, చిత్ర లహరి వంటి ప్రాజెక్ట్స్‌తో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు, రవితేజతో కలిసి ఏ తరహా కథను తీసుకురాబోతున్నాడనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు రవితేజ మాస్ యాక్షన్ పాత్రలలోనే ఎక్కువ కనిపించాడు. అయితే, ఈసారి మాత్రం ఫ్యామిలీ, ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఉండేలా స్క్రిప్ట్‌ను ప్లాన్ చేసినట్లు సమాచారం. దీంతో ఇది సంక్రాంతికి పర్ఫెక్ట్ సినిమా అవుతుందనే ఆలోచనలో ఉన్నారట.

వెంకటేష్ తరహాలోనే మాస్ రాజా కూడా సంక్రాంతి టైమ్ లో సీజన్ కు తగ్గ కాంటెంట్ తో హిట్టు కొట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నాడు. గతంలో దసరా, రామారావు ఆన్ డ్యూటీ లాంటి సినిమాలను నిర్మించిన ఈ నిర్మాత ఇప్పుడు రవితేజ - కిషోర్ ప్రాజెక్టును కూడా గ్రాండ్ గా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. మాస్, క్లాస్ మిక్స్‌గా రూపొందనున్న ఈ సినిమా, సంక్రాంతి రిలీజ్ కోసం ముందుగానే ప్లాన్ చేయబడింది.

# ఎప్పుడు ఏ వైపు నుంచి ఫోటో తీస్తారో తెలీదు!

ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. బాడీ ఇమేజ్‌తో తన కష్టాల గురించి ఎప్పుడూ ఓపెన్‌గా చెప్పే నటి సోనాక్షి సిన్హా, తన అధిక బరువు గురించి ఎప్పుడూ ఓపెన్ గా మాట్లాడుతుంది. ప్లస్ సైజ్ తనకు ఎప్పుడూ అడ్డంకి కాదని ధైర్యంగా చెబుతుంది. ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. దీని కారణంగా పబ్లిక్ లో గోప్యత విషయమై గందరగోళం నెలకొంటుందని, భారతదేశంలో ఈ విషయంపై జాగ్రత్త వహించాలని సోనాక్షి అంది. అలాగే తాను భారతదేశంలో స్విమ్మింగ్‌ను ఎందుకు ఇష్టపడను?అనే విషయాన్ని కూడా మాట్లాడింది. ఈత దుస్తులను ధరించేటప్పుడు.. ముఖ్యంగా పెరిగే వయసులో నేను ఎల్లప్పుడూ స్పృహతో ఉన్నాను. నేను ముంబయిలో లేదా ఈ దేశంలో ఈత కొట్టను.ఎందుకంటే ఎవరైనా రహస్యంగా ఫోటో తీసి ఎప్పుడు ఎక్కడికి పంపుతారో నాకుతెలియదు. ఇది ఇంటర్నెట్‌లో షికార్ చేయడం నాకు ఇష్టం లేదు. నేను భారతదేశం వదిలి



ఎక్కడికైనా వెళ్లినప్పుడుఈతకొడతాను.అనిస్పష్టంగా చెప్పింది. సినిమాఈ భయంవెనక ఏదోఒకకారణం ఉంటుంది.అలాగే నన్ను బరువుతగ్గాలనిఅమ్మఎప్పుడూ చెబుతూ ఉండేదని, కానీదానికి విరుద్ధంగా చేయడానికి ఇష్టపడేదానిని అని కూడా సోనాక్షి తన మొండితనం గురించి చెప్పింది.చిన్న పిల్లలుగా మనస్తత్వాలు అలా ఉంటాయి. కానీ మా అమ్మ నాకు చెప్పడం మానేసిన రోజునే నా బరువు గురించి నేను ఏదైనా చేయాల్సిన అవసరం ఉందని నాకు అనిపించిందని తెలిపింది.

## నివాస్ న్యూస్ సినిమా

# బికినీ బ్యూటీ సోనాల్ పర్ఫెక్ట్ టోన్డ్ లుక్



బాలయ్య-బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య-బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ మతిచెడే బికినీ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో ఆకట్టుకుంది. తన కళ్లకు అందమైన బ్లాక్ రేబాన్ ని ధరించి మోడ్రన్ టచ్ ఇచ్చింది. బికినీపై మెస్సీ స్లిప్ ఆన్ డ్రెస్ ధరించిన చౌహాన్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. సోనాల్ స్పెషల్ ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది. వరుస ఫోటోషూట్లతో గ్యాప్ లెస్ గా సోనాల్ ప్రయత్నం చూసి, తిరిగి టాలీవుడ్ అవకాశాలు కల్పిస్తుందేమో చూడాలి.